# హగ్గయి

1 రాజైన దర్యావేషు ఏలుబడియందు రెండవ సంవత్స
రము ఆరవ నెల మొదటి దినమున ప్రవక్తయగు
హగ్గయి ద్వారా యూదా దేశముమీద అధికారియు
షయల్తీయేలు కుమారుడునైన జెరుబ్బాబెలుకును
ప్రధానయాజకుడును యెహోజాదాకు కుమారుడునైన
యెహోషువకును యెహోవా వాక్కు ప్రత్యక్షమై
యీలాగు సెలవిచ్చెను—సైన్యములకధిపతియగు
2 యెహోవా ఆజ్ఞ ఇచ్చున దేమనగా। —సమయమింక
రాలేదు, యెహోవా మందిరమును కట్టించుటకు సమయ
3 మింక రాలేదని యీ జనులు చెప్పుచున్నారే.। అందుకు
యెహోవా వాక్కు ప్రత్యక్షమై ప్రవక్తయగు హగ్గయి
4 ద్వారా సెలవిచ్చినదేమనగా। —ఈ మందిరము పాడై
యుండగా మీరు సరంబీవేసిన యిండ్లలో నివసించుటకు
5 ఇది సమయమా?। కాబట్టి సైన్యములకధిపతియగు
యెహోవా సెలవిచ్చునదేమనగా—మీ ప్రవర్తనను
6 గూర్చి ఆలోచించుకొనుడి.। మీరు విస్తారముగా విత్తినను
మీకు కొంచెమే పండెను, మీరు భోజనము చేయు
చున్నను ఆకలి తీరకయున్నది, పానము చేయుచున్నను
దాహము తీరకయున్నది, బట్టలు కప్పుకొనుచున్నను
చలి ఆగకున్నది, పనివారు కష్టముచేసి జీతము సంపా
దించుకొనినను జీతము చినిగిపోయిన సంచిలో
7 వేసినట్టుగా ఉన్నది.। కాగా సైన్యములకధిపతియగు
యెహోవా సెలవిచ్చునదేమనగా—మీ ప్రవర్తనునుగూర్చి
8 ఆలోచించుకొనుడి.। పర్వతములెక్కి మ్రాను తీసికొని
వచ్చి మీరు ఈ మందిరమును కట్టించినయెడల దాని
యందు నేను సంతోషించి నన్ను ఘనపరచుకొందునని
9 యెహోవా సెలవిచ్చుచున్నాడు.। విస్తారముగా కావలె
నని మీరు ఎదురు చూచితిరి గాని కొంచెముగా పండెను;
మీరు దానిని ఇంటికి తేగా నేను దానిని చెదరగొట్టితిని;
ఎందుచేతనని యెహోవా అడుగుచున్నాడు. నా మంది
రము పాడైయుండగా మీరందరు మీ మీ యిండ్లు కట్టు
10 కొనుటకు త్వరపడుటచేతనే గదా.। కాబట్టి మిమ్మునుబట్టి
ఆకాశపుమంచు కురువకయున్నది, భూమి పండక
11 యున్నది.। నేను భూమికిని పర్వతములకును అనా
వృష్టి కలుగజేసి, ధాన్యము విషయములోను ద్రాక్షా
రసము విషయములోను తైలము విషయములోను
భూమి ఫలించు సమస్తము విషయములోను మను
ష్యుల విషయములోను పశువుల విషయములోను
చేతిపనులన్నిటి విషయములోను క్షామము పుట్టించి
యున్నాను.
షయల్తీయేలు కుమారుడైన జెరుబ్బాబెలును 12
యెహోజాదాకు కుమారుడును ప్రధానయాజకుడునగు
యెహోషువయు శేషించిన జనులందరును తమ దేవు
డైన యెహోవా మాటలు ఆలకించి, తమ దేవుడైన
యెహోవా ప్రవక్తయైన హగ్గయిని పంపించి, తెలియ
జేసిన వార్త విని యెహోవాయందు భయభక్తులు
పూనిరి.। అప్పుడు యెహోవా దూతయైన హగ్గయి 13
యెహోవా తెలియజేసిన వార్తనుబట్టి జనులకు ప్రక
టించినదేమనగా—నేను మీకు తోడుగా ఉన్నాను; ఇదే
యెహోవా వాక్కు.। యెహోవా యూదాదేశపు అధికారి 14
యగు షయల్తీయేలు కుమారుడైన జెరుబ్బాబెలు
యొక్క మనస్సును, ప్రధాన యాజకుడగు యెహో
జాదాకు కుమారుడైన యెహోషువ మనస్సును,
శేషించిన జనులందరి మనస్సును ప్రేరేపింపగా। వారు 15
కూడివచ్చి, రాజైన దర్యావేషుయొక్క యేలుబడి
యందు రెండవ సంవత్సరము ఆరవ నెల యిరువది
నాలుగవ దినమున సైన్యములకు అధిపతియగు తమ
దేవుని మందిరపు పనిచేయ మొదలు పెట్టిరి.
ఏడవ నెల యిరువది యొకటవ దినమున యెహోవా 2
వాక్కు ప్రవక్తయగు హగ్గయికి ప్రత్యక్షమై సెలవిచ్చిన
దేమనగా। —నీవు యూదాదేశపు అధికారియగు షయల్తీ 2
యేలు కుమారుడైన జెరుబ్బాబెలుతోను ప్రధానయాజ
కుడగు యెహోజాదాకు కుమారుడైన యెహోషువతోను
శేషించిన జనులతోను ఇట్లనుము। —పూర్వకాలమున 3
ఈ మందిరమునకు కలిగిన మహిమను చూచినవారు
మీలో ఉన్నారు గదా; అట్టివారికి ఇది ఎట్టిదిగా కనబడు
చున్నది? దానితో ఇది ఎందునను పోలినది కాదని
తోచు చున్నది గదా.। అయినను యెహోవా ఆజ్ఞ 4
ఇచ్చున దేమనగా—జెరుబ్బాబెలూ, ధైర్యము తెచ్చు
కొమ్ము; ప్రధానయాజకుడగు యెహోజాదాకు కుమా
రుడవైన యెహోషువా, ధైర్యము తెచ్చుకొమ్ము; దేశ
ములోనున్న సమస్తజనులారా, ధైర్యము తెచ్చుకొని
పని జరిగించుడి; నేను మీకు తోడుగా ఉన్నాను; ఇదే
సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు.। మీరు 5
ఐగుప్తుదేశములోనుండి వచ్చినప్పుడు నేను మీతో
చేసిన నిబంధన జ్ఞాపకము చేసికొనుడి; నా ఆత్మ మీ
మధ్యన ఉన్నది గనుక భయపడకుడి.। మరియు సైన్య 6
ములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదే
మనగా—ఇక కొంతకాలము ఇంకొకమారు ఆకాశమును
భూమిని సముద్రమును నేలను నేను కంపింపజేతును.।

7 నేను అన్యజనులనందరిని కదలింపగా అన్యజనులందరి
యొక్క యిష్టవస్తువులు తేబడును; నేను ఈ మందిర
మును మహిమతో నింపుదును; ఇదే సైన్యములకు
8 అధిపతియగు యెహోవా వాక్కు.। —వెండి నాది,
బంగారు నాది, ఇదే సైన్యములకు అధిపతియగు
9 యెహోవా వాక్కు.। —ఈ కడవరి మందిరము యొక్క
మహిమ మునుపటి మందిరముయొక్క మహిమను
మించునని సైన్యములకు అధిపతియగు యెహోవా
సెలవిచ్చుచున్నాడు. ఈ స్థలమందు నేను సమా
ధానము నిలుపననుగ్రహించెదను; ఇదే సైన్యములకు
అధిపతియగు యెహోవా వాక్కు.
10 మరియు దర్యావేషు ఏలుబడియందు రెండవ
సంవత్సరము తొమ్మిదవనెల యిరువది నాల్గవ దిన
మున యెహోవా వాక్కు ప్రవక్తయగు హగ్గయికి ప్రత్య
11 క్షమై సెలవిచ్చినదేమనగా। —సైన్యములకు అధిపతి
యగు యెహోవా ఈలాగున ఆజ్ఞ ఇచ్చుచున్నాడు
—యాజకులయొద్ద ధర్మశాస్త్ర విచారణచేయుము.।
12 ఒకడు ప్రతిష్ఠితమైన మాంసమును తన వస్త్రపుచెంగున
కట్టుకొని, తన చెంగుతో రొట్టెనైనను వంటకమునైనను
ద్రాక్షారసమునైనను తైలమునైనను మరి ఏవిధమగు
భోజనపదార్థమునైనను ముట్టినయెడల, ఆ ముట్టినది
ప్రతిష్ఠితమగునా? యని యాజకులనడుగగా వారు
13 కాదనిరి। శవమును ముట్టుటవలన ఒకడు అంటుపడి
అట్టివాటిలో దేనినైనను ముట్టినయెడల తాను ముట్టి
నది అపవిత్రమగునాయని హగ్గయి మరల నడుగగా
14 యాజకులు—అది అపవిత్రమగు ననిరి.। అప్పుడు
హగ్గయి వారి కీలాగు ప్రత్యుత్తరమిచ్చెను—ఈ
ప్రజలును ఈ జనులును నా దృష్టికి ఆలాగుననే
యున్నారు; వారు చేయు క్రియలన్నియు వారచ్చట
అర్పించునవియన్నియు నా దృష్టికి అపవిత్రములు;
15 ఇదే యెహోవా వాక్కు.। —ఈ రాతి మీద రాయియుంచి
యెహోవా మందిరము కట్టనారంభించినది మొదలు
కొని ఆ వెనుక మీకు సంభవించినదానిని ఆలోచనచేసి
కొనుడి.। నాటనుండి యొకడు ఇరువది కుప్పల కంకులు 16
వేయగా పది కుప్పలంత ధాన్యమే తేలుచున్నది; తీసి
కొనవలెనని ఏబది కొలల తొట్టియొద్దకు ఒకడు రాగా
ఇరువది కొలలు మాత్రమేదొరకును.। తెగులుతోను 17
కాటుకతోను వడగండ్లతోను మీ కష్టార్జితమంతటిని నేను
నాశనము చేసియున్నాను; అయినను మీలో ఒకడును
తిరిగి నాయొద్దకు రాలేదు; ఇదే యెహోవా వాక్కు.।
మీరు ఆలోచించుకొనుడి. ఇంతకుముందుగా తొమ్మిదవ 18
నెల యిరువది నాలుగవ దినమునుండి, అనగా
యెహోవా మందిరపు పునాది వేసిన నాటనుండి మీకు
సంభవించిన దానిని ఆలోచించుకొనుడి.। కొట్లలో ధాన్య 19
మున్నదా? ద్రాక్షచెట్లయినను అంజూరపుచెట్లయినను
దానిమ్మచెట్లయినను ఒలీవచెట్లయినను ఫలించక
పోయెను గదా. అయితే ఇది మొదలుకొని నేను
మిమ్మును ఆశీర్వదించెదను.
మరియు ఆ నెల యిరువది నాలుగవ దినమున 20
యెహోవా వాక్కు హగ్గయికి మరల ప్రత్యక్షమై సెల
విచ్చినదేమనగా। —యూదాదేశపు అధికారియగు 21
జెరుబ్బాబెలుతో ఇట్లనుము—ఆకాశమును భూమిని
నేను కంపింపజేయుచున్నాను.। రాజ్యముల సింహాసన 22
ములను నేను క్రింద పడవేతును; అన్యజనుల రాజ్య
ములకు కలిగిన బలమును నాశనము చేతును;
రథములను వాటిని ఎక్కిన వారిని క్రింద పడవేతును;
గుఱ్ఱములును రౌతులును ఒకరి ఖడ్గముచేత ఒకరు
కూలుదురు.। నా సేవకుడవును షయల్తీయేలు కుమా 23
రుడవునైన జెరుబ్బాబెలూ, నేను నిన్ను ఏర్పరచు
కొనియున్నాను గనుక ఆ దినమున నేను నిన్ను తీసికొని
ముద్ర యుంగరముగా చేతును; ఇదే సైన్యములకు
అధిపతియగు యెహోవా వాక్కు.